# విద్యార్థినీ విద్యార్థులకు కిట్లు పంపిణీ .



అమలాపురం టౌన్ పెన్ పవర్ జూలై 18:అమలాపురం పట్టణంలోని నారాయణపేట నందు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో, అమలాపురం మహాత్మా గాంధీ మున్సిపల్ హైస్కూల్ మరియు కొంకాపల్లి జవహర్ లాల్ మున్సిపల్ పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు కిట్లను(స్కూల్ బ్యాగ్,యూనిఫారం,షూస్,సాక్సులు) లను మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి నాగేంద్ర సత్య నాగమణి మరియు మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్ చేతుల మీదుగా గురువారం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పిండి అమరావతి,పిండి రాజా, ఆయా పాఠశాలల హెచ్ ఎం లు ,వార్డు కౌన్సిలర్ చిక్కాల రాంబాబు,తిక్కా సత్య లక్ష్మి,మరియు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

పెన్ పవర్
రాయలసీమ
తిరుపతి । చిత్తూరు । అన్నమయ్య । వై.ఎస్.ఆర్ కడప । నంద్యాల । కర్నూలు । అనంతపురం

# హెల్మెట్ లేకుండా వాహనాలు నడపకుడదు.

## 12వ అదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్




**పెన్ పవర్ – శ్రీ కాళహస్తి టౌన్, జూలై 18.**రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు గురువారం నాడు శ్రీకాళహస్తి కోర్ట్ ఆవరణం నుండి పెళ్లి మండపం వరకు హెల్మెట్ తప్పక వాడాలనే అవగాహన కార్యక్రమ ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి 12వ అదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్ మరియు సీనియర్ సివిల్ జడ్జ్ బేబీ రాణి పాల్గొన్ని ర్యాలి ప్రారంభించారు. అనంతం అనంతరం న్యాయమూర్తులు కూడా ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలి అనంతరం న్యాయమూర్తులు ఇరువురు మాట్లాడుతూ... ప్రతి ఒక్క వాహనదారులు తప్పక హెల్మెట్ వాడాలని, ఎందుకంటే ఏమైనా ప్రమాదాలు జరిగినప్పుడు ముందుగా తలభాగం దెబ్బతిని ప్రాణాలు పోయే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి, కావున హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాపాయం నుంచి త్వరతగతిన తప్పించు కోవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో న్యాయవాదులు,పారా లీగల్ వాలంటీర్లు, కోర్టు సిబ్బంది, డిగ్రీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి దోపిడీలను శ్వేత పత్రం ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నాం.

## జగనన్న ఇళ్ల పట్టాల పేరుతో ప్రభుత్వ సొమ్ము దోచుకున్న వైకాపా నాయకులు.

## ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి.

**పెన్ పవర్ – శ్రీ కాళహస్తి, జూలై 18:**గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జరిగిన అక్రమాలు, దోపిడీలపై ప్రజలకు వాస్తవాలు తెలియజేసేందుకు చంద్రబాబునాయుడు ప్రభుత్వం శ్వేతపత్రాలను విడుదల చేయడం జరుగుతోందని శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి గురువారం పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. వైసీపీ పాలకులు ఏ విధంగా అక్రమాలు చేశారో, దందాలు చేశారో, ఎంత దోచుకున్నారో ఆధారాలతో సహా శ్వేతపత్రాల ద్వారా మా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బయట పెడుతున్నారని అన్నారు. ఇక మిగిలిన శ్వేత పత్రాలు అసెంబ్లీ సాక్షిగా విడుదల చెయ్యడం జరుగుతుందని తెలిపారు.

ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనలో దాదాపు 1.76 లక్షల ఎకరాల భూ ఆక్రమణలు జరిగాయి. వాటి విలువ రూ.36,576 కోట్లు పైనే. ఇళ్ల పట్టాల పేరుతో 10 వేల ఎకరాలు, ఇసుక దందాలో రూ.9,750 కోట్ల దోచుకున్నారు. వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన భయంకరమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ జీవో: 612ను రద్దు చేయడం జరిగింది. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో వైసీపీ నేతలు భూదోపిడీకి పాల్పడ్డారు. ప్రైవేటు వ్యక్తిని ల్యాండ్ టైటిలింగ్ ఆఫీసర్ గా నియమించి పేద ప్రజల భూములను కొట్టేయాలని పన్నాగం పన్నారు. ఇంతటి ప్రమాదకరమైన చట్టాన్ని దేశంలో బీజేపీ పాలిత రాష్ట్రాలు సైతం అమలు చెయ్యలేదు. కానీ నల్ల చట్టంలోని లొసుగులను గ్రహించిన జగన్ రెడ్డి ప్రభుత్వం జీవో 512ను జారీ చేసి అక్రమాలను సక్రమంగా మార్చే ఆయుధంగా నల్లచట్టాన్ని వాడుకున్నారు. సొంతవారి కోసం రికార్డుల సృష్టించే ఎత్తుగడ జగన్ రెడ్డి పన్నారు. హౌసింగ్ కాలనీ ఎక్కడ రావాలో వైసీపీ నేతలే నిర్ణయించేవారు, అందుకు ముందే స్థలం కొని తిరిగి ప్రభుత్వానికి అధిక రేటుకు అమ్మేశారు. అనేక రెట్ల పరిహారం కొట్టేశారు, తక్కువ ధరకు రైతుల నుంచి భూములను కొనుగోలు చేసి ఎక్కువ ధరకు ప్రభుత్వానికి ఇళ్ల స్థలాల కోసం అమ్మిన వైసీపీ నేతల భాగోతాల గురించి సాక్షాధారాలతో సహా శ్వేతపత్రంలో పొందుపరచడం జరిగింది. ఇళ్ల పట్టాల్లో వైసీపీ నేతలు ప్రజాధనాన్ని కొల్లగొట్టారు. వీరి దగ్గర నుంచి ప్రతీ రూపాయి వసూలు చేసి ప్రజా ఖజానాకు జమకడుతామని తెలిపారు. తిరుపతి, రేణుగుంటలోని మఠం భూములను, పుంగనూరులో 982 ఎకరాలను కూడా కొట్టేశారు. దస్పల్లా భూములను కొట్టేసి ఇళ్లు కట్టారు. చిత్తూరులో 782 ఎకరాలు, ఒంగోలులో

నకిలీ పత్రాలతో రూ.101 కోట్లల ఆస్తి కాజేసేందుకు అవ భూములను వైసీపీ నేతలకు ధారాదత్తం చేశారు. తక్కువ ధరకు 40 వేల ఎకరాలు కొన్నారు. అధికారులను బెదిరించి భూములకు పట్టాలు తెచ్చుకునేవారు. వాటిలో భవనాలు కట్టుకున్నారు. రుషికొండలో రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టి ప్రజా ధనాన్ని వృధా చేశారు. భూహక్కు పత్రం పేరుతో ప్రచారానికి ప్రభుత్వ సొమ్ములు రూ.13 కోట్లు ఖర్చు చేశారు. భూముల రీసర్వే పేరుతో పాస్ బుక్ లపై జగన్ చిత్రం ముద్రించుకున్నారు. వైసీపీ జిల్లా కార్యాలయాల కోసం రెండేసి ఎకరాలను నామమాత్రపు రుసుముతో 33 ఏళ్ల లీజుకు ఇచ్చుకున్నారు. మొత్తం రూ.ముడ వందల కోట్ల విలువైన భూమలను రాష్ట్రంలోని అన్ని జిల్లాలో కేటాయించుకున్నారు. కొండలను సైతం జగన్ రెడ్డి ప్రభుత్వం అనకొండల్లా మింగేసి గుండులు కొట్టేశారు. ఇష్టానుసారంగా నిబంధనలకు విరుద్ధంగా వైసీపీ ఎమ్మెల్యేలే ఆక్రమంగా భూగర్భవనరులను తొవ్వేశారు. వైసీపీ నేతలు ఇసుకాసురుల అవతారాలెత్తి ఇసుకను మింగేశారు. వందలాది టిప్పర్ల ఇసుక అక్రమంగా ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నా అధికారులు పట్టించుకోలేదు. ఉచిత ఇసుక విధానాన్ని రద్దు చేసి నూతన ఇసుక విధానం




పేరుతో భవన నిర్మాణ రంగాన్ని జగన్ రెడ్డి ప్రభుత్వం కుప్ప కూల్చింది. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో ఉన్న నిధులను సైతం వైసీపీ నాయకులు వదిలి పెట్టలేదు. గృహ నిర్మాణ శాఖకు సరఫరాల పేరుతో 98 లక్షల టన్నుల ఇసుకను మింగేశారు. జేపి వెంచర్స్ చెల్లించాల్సిన మొత్తం నుంచి రూ.800 కోట్లు మినహాయించారు. మింగేసిన ఇసుకతో దాదాపు పది లక్షలకు పైగా ఇళ్లు కట్టుకోవచ్చని ఎమ్మెల్యే బొజ్జల అన్నారు. గత పాలకులు అవినీతిని కుటమి ప్రభుత్వం ప్రజల ముందు ఉంచడం జరుగుతుందని తెలిపారు.